ఆకాశవాణి హైదరబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 02.05.2026 సమయం: 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. పశ్చిమాసియాలో పరిస్థితి నేపథ్యంలో మన దేశంలో ఇంధన సరఫరా నిరంతరాయంగా సాగేలా అన్ని చర్యలు తీసుకుంటున్నానని ప్రభుత్వం స్పష్టం చేసింది.
2. పశ్చిమాసియా ఘర్షణల అంతానికి ఇరాన్ చేసిన తాజా ప్రతిపాదనను అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తిరస్కరించారు.
3. 2027 జనగణనలో భాగంగా ఆరు రాష్ట్రాలలో మొదటి విడతలో క్షేత్ర స్థాయి వివరాల సేకరణ ప్రారంభమైంది.
4. IPL క్రికెట్ లో నిన్న రాత్రి జై పూర్ లో జరిగిన మ్యాచ్ లో ఢిల్లీ క్యాపిటల్స్, రాజస్థాన్ రాయల్స్ ని 7 వికెట్ల తేడాతో ఓడించింది.

**GOVT-WEST ASIA:**

పశ్చిమ ఆసియాలో మారుతున్న పరిస్థితుల నేపథ్యంలో ఇంధన సరఫరా, సముద్రయాన కార్యకలాపాలను సులభతరం చేయడానికి భారతీయ పౌరులకు అవసరమైన తోడ్పాటును అందించడానికి అన్ని ముందస్తు జాగ్రత్తలు అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు ప్రభుత్వం తెలిపింది. చమురు ఖనిజ వాయువు మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలుపుతూ, దేశ వ్యాప్తంగా LPG అక్రమ నిల్వలు నల్లబజారు విక్రయాలను అరికట్టడానికి అమలు చర్యలు కొనసాగుతున్నాయని, ఇందులో భాగంగా దేశ వ్యాప్తంగా 2,300 కంటే ఎక్కువ దాడులు నిర్వహించినట్లు పేర్కొంది. పరిశ్రమ ప్రాతిపదికన ఆన్‌లైన్ ఎల్‌పిజి సిలిండర్ బుకింగ్‌లు 98 శాతానికి పెరిగాయని, సుమారు 41.6 లక్షల బుకింగ్‌లకు గాను దాదాపు 49.8 లక్షల గృహ వినియోగ సిలిండర్లు పంపిణీ చేయబడ్డాయని తెలిపింది. అక్రమ మళ్లింపును నిరోధించడానికి 'డెలివరీ ఆథెంటికేషన్ కోడ్' ఆధారిత పంపిణీ 93 శాతానికి పెరిగింది. ఫిబ్రవరి నెలలో మొత్తం

21.7 లక్షల 5 కిలోల FTL సిలిండర్లు విక్రయించబడ్డాయని, 79 వేలకు పైగా 5 కిలోల సిలిండర్లు పంపిణీ చేయబడ్డాయని పేర్కొంది. మొత్తం కమర్షియల్ ఎల్‌పిజి కేటాయింపులను సంక్షోభానికి ముందు ఉన్న స్థాయిలలో 70 శాతానికి పెంచారు, ఇందులో 10 శాతం సంస్కరణల ఆధారిత కేటాయింపులు కూడా ఉన్నాయి. మార్చి నుండి సుమారు 5.88 లక్షల PNG కనెక్షన్లకు గ్యాస్ సరఫరా ప్రారంభమైందని అదనంగా 2.68 లక్షల కనెక్షన్ల కోసం మౌలిక సదుపాయాలు కల్పించినట్లు వివరించింది. పశ్చిమాసియా ప్రాంతంలోని భారతీయ నావికులందరూ సురక్షితంగా ఉన్నారని  గత 24 గంటల్లో భారతీయ పతాకం ఉన్న నౌకలకు సంబంధించి ఎటువంటి ప్రమాద సంఘటనలు నమోదు కాలేదని ప్రభుత్వం పేర్కొంది. డిజి షిప్పింగ్ కంట్రోల్ రూమ్ ప్రారంభించినప్పటి నుండి ఇప్పటివరకు 8,200 కంటే ఎక్కువ ఫోన్ కాల్స్ 17 వేల కంటే ఎక్కువ ఇమెయిల్‌లను నిర్వహించింది. గత 24 గంటల్లోనే 113 కాల్స్  295 ఇమెయిల్‌లు అందాయి. భారతీయ పౌరులు, వారి కుటుంబ సభ్యుల సందేహాలకు సమాధానమివ్వడానికి విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖలోని ప్రత్యేక కంట్రోల్ రూమ్ కూడా పని చేస్తోంది. ఆ ప్రాంతం నుండి భారతదేశంలోని వివిధ ప్రాంతాలకు అదనపు విమానాలు నడుస్తున్నాయని, విమాన ప్రయాణ పరిస్థితులు మెరుగుపడుతున్నాయని ప్రభుత్వం చెప్పింది. అంతేకాకుండా, టెహ్రాన్‌లోని భారత రాయబార కార్యాలయం భూ సరిహద్దు మార్గాల ద్వారా 2,490 మంది భారతీయ పౌరులను ఇరాన్ నుండి సురక్షితంగా తరలించడానికి తగిన ఏర్పాట్లు చేసింది.

**NSD**

**FURTHER REV. TRUMP IRAN WAR:**

కొనసాగుతున్న ఘర్షణను అంతం చేసేందుకు ఇరాన్ ప్రతిపాదించిన తాజా ప్రతిపాదనను డొనాల్డ్ ట్రంప్ తిరస్కరించారు. చర్చల ద్వారా పరిష్కారం లభించే అవకాశాల గురించి సందేహాలు వస్తున్నాయని, ఉద్రిక్తతలు మరింత పెరిగే ప్రమాదం కూడా ఉందని హెచ్చరించింది. ఇరాన్ తన సవరించిన ప్రతిపాదనను మధ్యవర్తుల ద్వారా సమర్పించగా, ఆ దేశ ప్రభుత్వ మీడియా ఈ విషయాన్ని ధృవీకరించింది. చర్చల్లో టెహ్రాన్ పురోగతి సాధించిందని ట్రంప్ అంగీకరించినప్పటికీ, ప్రస్తుత నిబంధనల పట్ల తాను అసంతృప్తిగా ఉన్నానని, తాను అంగీకరించలేని రాయితీలను ఇరాన్ కోరుతోందని ఆయన పేర్కొన్నారు. అలాగే ఇరాన్ నాయకత్వం చాలా అస్తవ్యస్తంగా

ఉందని వ్యాఖ్యానిస్తూ, ఇరు పక్షాల మధ్య కొనసాగుతున్న అపనమ్మకాన్ని ఆయన సూచించారు. అయితే, తమ దేశంలో అంతర్గత అస్థిరత లేదనీ, చర్చలకు ప్రయత్నాలు చేస్తూనే ఉన్నామని ఇరాన్ ప్రభుత్వ అనుబంధ మీడియా స్పష్టం చేసింది. ఇలా ఉండగా, లెబనాన్‌లో ఇజ్రాయెల్ జరిపిన దాడుల్లో ఒకే రోజు ఇద్దరు పిల్లలతో సహా 30 మందికి పైగా మరణించినట్లు సమాచారం. ఇది గత నెలలో అమెరికా మధ్యవర్తిత్వంతో కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించడమేనన్న ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.

**NSD**

**INDIA-CRUDE SOURCING:**

ప్రపంచ ఇంధన సంక్షోభం సమయంలో ఇంధన భద్రతను బలోపేతం చేసే ప్రయత్నాల్లో భాగంగా, భారతదేశం తన ముడి చమురు దిగుమతి చేసుకునే దేశాల సంఖ్యను  గతంలోని 27 దేశాల నుండి 41 దేశాలకు విస్తరించిందని కేంద్ర పెట్రోలియం ఖనిజ వాయువు శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరి తెలిపారు. దక్షిణ గుజరాత్‌లో జరిగిన 'వైబ్రాంట్ గుజరాత్ రీజినల్ కాన్ఫరెన్స్'లో ఆయన మాట్లాడుతూ... ఈ సంక్షోభాన్ని ఎదుర్కోవడంలో దీర్ఘకాలిక ప్రణాళిక కీలక పాత్ర పోషించిందని పేర్కొన్నారు. దేశీయ ఉత్పత్తిని పెంచడంపై స్పందిస్తూ, రిఫైనరీలలో LPG దిగుబడిని గరిష్ఠం చేయాలని ఆదేశాలు జారీ చేశామని, తద్వారా మన దేశీయ ఉత్పత్తిని 60 శాతం మేర పెంచామని పూరి చెప్పారు.

**NSD**

**CENSUS 2027:**

జనాభా గణన 2027 మొదటి దశలో భాగంగా, ఆంధ్రప్రదేశ్, అరుణాచల్ ప్రదేశ్, హర్యానా, చండీగఢ్, మధ్యప్రదేశ్  ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాలలో ఇళ్ల జాబితా నమోదు గృహ గణన (HLO) క్షేత్రస్థాయి కార్యకలాపాలు ప్రారంభమయ్యాయి. ఈ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలలో నోటిఫై చేసిన 15 రోజుల 'స్వయం గణన' గడువు ముగియడంతో ఈ ప్రక్రియ మొదలైంది. ఈ కసరత్తు 2026 మే 30 వరకు కొనసాగుతుందని, ఈ సమయంలో శిక్షణ పొందిన ఎన్యుమరేటర్లు డేటా సేకరణ కోసం ఇంటింటికీ తిరుగుతారని కేంద్ర హోం మంత్రిత్వ శాఖ తెలిపింది. మరోవైపు, ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ ప్రాంతం, రాజస్థాన్, మహారాష్ట్ర, మేఘాలయ, జార్ఖండ్‌లలో జనాభా

గణన 2027 కింద 'స్వయం గణన' సౌకర్యం ప్రారంభమైంది. ఈ ఆన్‌లైన్ సదుపాయం మే 15 వరకు అందుబాటులో ఉంటుంది. ఆ తర్వాత, ఈ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలలో మే 16 నుండి జూన్ 14 వరకు ఇంటింటికీ వెళ్లి ఇళ్ల జాబితాను నమోదు చేసే కార్యక్రమం జరుగుతుంది.

**NSD**

**EC-REPOLL:**

పశ్చిమ బెంగాల్‌లోని 15 పోలింగ్ కేంద్రాల్లో రీపోలింగ్ నిర్వహించాలని ఎన్నికల సంఘం ఆదేశించింది. ఇందులో భాగంగా రాష్ట్రంలోని మగ్రాహత్ పశ్చిమ అసెంబ్లీ నియోజకవర్గంలోని 11 పోలింగ్ కేంద్రాల్లో, డైమండ్ హార్బర్ అసెంబ్లీ నియోజకవర్గంలోని నాలుగు పోలింగ్ కేంద్రాల్లో ఈరోజు పోలింగ్ జరగనుంది. ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు ఓటింగ్ నిర్వహించనున్నారు.

**NSD**

**PANCHAYATI RAJ-WORKSHOP:**

కేంద్ర పంచాయతీ రాజ్ మంత్రిత్వ శాఖ ఈరోజు హైదరాబాద్‌లో 'ఆత్మనిర్భర్ పంచాయతీ' కార్యక్రమంపై ఒక వర్క్‌షాప్‌ను నిర్వహించనుంది. రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ అభియాన్ కింద పంచాయతీ రాజ్ మంత్రిత్వ శాఖ చేపట్టిన ఈ ఆత్మనిర్భర్ పంచాయతీ కార్యక్రమం దార్శనికత, లక్ష్యాలు, కార్యాచరణ చట్రాన్ని ఈ వర్క్‌షాప్ ద్వారా పాల్గొనేవారికి పరిచయం చేస్తారు. పంచాయతీ రాజ్ మంత్రిత్వ శాఖ కార్యదర్శి వివేక్ భరద్వాజ్ ముఖ్య ప్రసంగం చేస్తూ ఆత్మనిర్భర్ పంచాయతీ కార్యక్రమ దార్శనికతను వివరిస్తారు; ఆ తర్వాత జాతీయ విధాన లక్ష్యాలు, సాంకేతిక రోడ్‌మ్యాప్ ఆశించిన ఫలితాలపై వివరణాత్మక ప్రెజెంటేషన్ ఉంటుంది.

**NSD**

**RBI-2000 BANK NOTES:**

2 వేల రూపాయల నోట్ల ఉపసంహరణను ప్రకటించిన దాదాపు మూడేళ్ల తర్వాత, చలామణిలో ఉన్న అటువంటి నోట్లలో 98.47 శాతం తిరిగి వచ్చాయని భారత రిజర్వ్ బ్యాంక్ తెలిపింది. తన కరెన్సీ నిర్వహణ ప్రక్రియలో భాగంగా మే 19, 2023న 2,000 రూపాయల నోట్లను ఉపసంహరిస్తున్నట్లు రిజర్వ్ బ్యాంక్ ప్రకటించింది. ఆ సమయంలో చలామణిలో ఉన్న ఈ నోట్ల

మొత్తం విలువ 3.56 లక్షల కోట్లుగా ఉండేది. తాజా గణాంకాల ప్రకారం, ఏప్రిల్ 30, 2026 నాటికి ఈ విలువ భారీగా తగ్గి 5,451 కోట్లకు చేరుకుంది.

**NSD**

**UKD-ADI KAILASH YATRA:**

ఉత్తరాఖండ్‌లోని పితౌరాగఢ్ జిల్లా సరిహద్దు ప్రాంతంలో ఆది కైలాస్ ఓం పర్వత్ యాత్ర ఈరోజు ప్రారంభమైంది. 350 మందికి పైగా భక్తులతో కూడిన మొదటి బృందం ధార్చుల నుండి ఈ ఎత్తైన పుణ్యక్షేత్రాలకు బయలుదేరింది. దేశవ్యాప్తంగా వచ్చిన యాత్రికులతో కూడిన వాహనాల కాన్వాయ్‌ను సబ్ డివిజనల్ మేజిస్ట్రేట్ ఆశిష్ జోషి జెండా ఊపి ప్రారంభించారు.

**NSD**

**IPL-CRICKET:**

ఐపీఎల్ క్రికెట్‌లో, జైపూర్‌లోని సవాయ్ మాన్ సింగ్ స్టేడియంలో నిన్న రాత్రి జరిగిన మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్‌పై ఢిల్లీ క్యాపిటల్స్ (DC) ఏడు వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఈరోజు చెన్నైలోని ఎం.ఏ. చిదంబరం స్టేడియంలో చెన్నై సూపర్ కింగ్స్ ముంబై ఇండియన్స్ జట్లు తలపడనున్నాయి. ఈ మ్యాచ్ రాత్రి 7:30 గంటలకు ప్రారంభమవుతుంది.

**NSD**

**GOVT-WEST ASIA:**

Government has said that it is ensuring preparedness and taking all necessary steps to facilitate energy supply, maritime operations, and support to Indian nationals, amid the evolving West Asia situation. In a statement, Ministry of Petroleum and Natural Gas said that enforcement actions to curb hoarding and black marketing of LPG is continuing across the country, more than 2 thousand 3 hundred raids were conducted across the country. It said that online LPG cylinder bookings increased to 98 percent on industry basis, around 49.8 Lakh domestic LPG cylinders were delivered against bookings of around 41.6 lakh LPG cylinders. Delivery Authentication Code based deliveries have increased to around 93 percent to prevent diversion. It mentioned that the total number of 5 Kg FTL cylinders sold during the month of February were around 21.7 Lakh and over 79 thousand 5Kg cylinders were delivered. Total commercial LPG allocation has been increased to about 70 percent of pre-crisis levels, including 10 percent reform-linked allocation. Since March, about 5.88 Lakh PNG connections have been gasified and infrastructure has been created for additional 2.68 lakh connections. It

further noted that all Indian seafarers in the region are safe, and no incident involving Indian-flagged vessels has been reported in the past 24 hours. The DG Shipping Control Room has handled over 8 thousand 2 hundred calls and more than 17 thousand emails since activation. In the past 24 hours, 113 calls and 295 emails have been received.

**INDIA-CRUDE SOURCING:**

Union Minister for Petroleum and Natural Gas Hardeep Singh Puri has said India expanded its crude oil sourcing base to 41 countries from 27 earlier, as part of efforts to strengthen energy security during the global energy crisis. While speaking at the Vibrant Gujarat Regional Conference in South Gujarat, he said that long-term planning played a key role in managing the crisis. On boosting domestic production, Puri said, orders were issued to maximise LPG yield at refineries, and we increased our domestic production by 60 percent.

**CENSUS 2027:**

Field operations for Houselisting and Housing Census (HLO), under Phase 1 of Census 2027, have commenced in Andhra Pradesh, Arunachal Pradesh, Haryana, Chandigarh, Madhya Pradesh and Chhattisgarh. This follows the completion of the notified 15-day Self-Enumeration period in these States and Union Territories. Ministry of Home Affairs said that the exercise will continue till May 30, 2026, during which trained Enumerators will undertake house-to-house visits for data collection. Meanwhile, Self-Enumeration facility under Census 2027 has also commenced in Municipal Corporation of Delhi area, Rajasthan, Maharashtra, Meghalaya and Jharkhand. The online facility will remain available till 15$^{th}$ of May, after which corresponding house-to-house Houselisting Operations in these States and UTs will be conducted between May 16th to June 14th.

**EC-REPOLL:**

The Election Commission has ordered for repolling in 15 polling Stations of West Bengal, which will be held today in 11 Polling Stations of Magrahat Paschim Assembly Constituency and four Polling Stations of Diamond Harbour Assembly Constituency in the state. Poling will be held between 7 AM and 6 PM.

**PANCHAYATI RAJ-WORKSHOP:**

Ministry of Panchayati Raj will organize an outreach workshop on Atmanirbhar Panchayat Initiative in Hyderabad today. The outreach workshop will introduce participants to the vision, objectives and operational framework of the Atmanirbhar Panchayat Programme, an initiative of the Ministry of Panchayati Raj under the Rashtriya Gram Swaraj Abhiyan. Secretary, Ministry of Panchayati Raj, Vivek Bharadwaj will deliver the keynote address outlining the vision of the Atmanirbhar Panchayat Programme, followed by a detailed presentation on the national policy objectives, technical roadmap and expected outcomes.

**RBI-2000 BANK NOTES:**
The Reserve Bank of India has said that 98.47 per cent of the 2,000 rupees denomination banknotes in circulation have been returned, nearly three years after it announced their withdrawal. The central bank had declared the withdrawal of Rs 2,000 notes from circulation on May 19, 2023, as part of its currency management exercise. At that time, the total value of such notes in circulation stood at 3.56 lakh crore rupees. According to the latest data, this figure has now sharply declined to 5,451 crore rupees as of April 30, 2026.

**UKD-ADI KAILASH YATRA:**
In Uttarakhand, the pilgrimage to Adi Kailash and Om Parvat commenced in the border region of Pithoragarh district today as the first batch of over 350 devotees left Dharchula for the high-altitude shrines. Sub-divisional Magistrate Ashish Joshi flagged off the convoy of vehicles carrying pilgrims from across the country.

**FURTHER REV. TRUMP IRAN WAR:**
Donald Trump has rejected Iran’s latest proposal to end the ongoing conflict, casting doubt on prospects for a negotiated settlement and warning of the risk of further escalation. Iran submitted its revised offer through mediators, with state media confirming the handover. Trump acknowledged that Tehran had made strides in negotiations but said he remains dissatisfied with the terms on the table, stating that Iran is seeking concessions he cannot accept. He also described Iran’s leadership as very disjointed, signalling continued mistrust between the two sides. Iranian state-linked media, including Fars news agency, reported that the country’s leadership remains fully engaged in overseeing the переговорations, countering speculation of internal instability.The diplomatic impasse comes amid intensifying violence

elsewhere in West Asia. In Lebanon, Israeli strikes have reportedly killed more than 30 people in a single day, including two children, raising concerns over violations of a US-brokered ceasefire agreed last month.

**IPL-CRICKET:**

In IPL Cricket, Delhi Capitals (DC) defeated Rajasthan Royals by seven wickets at Sawai Mansingh Stadium in Jaipur last night. Today, Chennai Super Kings will take on Mumbai Indians at MA Chidambaram Stadium, Chennai. The match will begin at 07.30 PM.